రాగం: తిలంగ్

తాళం: ఆది

ఏ కులజుడైననేమి యెవ్వడైన నేమి
ఆకడ నాతడె హరి నెరిగినవాడు

1. పరగినసత్యసంపన్నుడైనవాడే
పరనిందసేయ దత్పరుడుగానివాడు
అరుదైనభూతదయానిధియగువాడే
పరులుతానేయని భావించువాడు

2. జగతిపై హితముగా జరియించువాడే
పగలేక మతిలోన బ్రదికినవాడు
తెగి సకలము నాత్మ దెలిసినవాడే
తగిలి వేంకటేశుదాసుడయినవాడు